nipuna
Every Wednesday Free Supplement
05.
21 ఫిబ్రవరి 2024
పేజీలు 8

**బంగారం నిల్వల జాబితా**

బంగారం నిల్వలు ఏ దేశం వద్ద ఎంత మొత్తం ఉన్నాయన్న జాబితాను 'ఫోర్బ్స్' జనవరి 18న విడుదల చేసింది. దీనిలో 8,1336.46 టన్నులతో అమెరికా మొదటి స్థానంలో నిలిచింది. జర్మనీ (3,352.65) 2, ఇటలీ (2,451.84) 3, ఫ్రాన్స్ (2,436.88) 4, రష్యా (2,332.74) 5, చైనా (2,191.53) 6, స్విట్జర్లాండ్ (1,040) 7, జపాన్ (845.97) 8, భారత్ (800.78) 9, నెదర్లాండ్స్ (612.45) 10వ స్థానాల్లో ఉన్నాయి.

# డిజైనింగ్ కెరీర్.. డీసెంట్ ఫ్యూచర్

**పది తర్వాత ఏం చదవాలని ఆలోచిస్తున్నారా? ఆసక్తి, సామర్థ్యం, అవకాశాల గురించి ఆలోచించండి. బొమ్మలు వేయడం, క్రాఫ్ట్స్ వంటి వాటి పై ఆసక్తి ఉన్నవారు డిజైన్ కెరీర్ వైపు దృష్టి పెడుతున్నారు. అగ్గిపెట్టెలో పట్టే సిరిసిల్ల చీర గురించి విన్నప్పుడు అది సాధ్యమా అనిపిస్తుంది. ఫలక్‌నుమా ప్యాలెస్ వంటివి చూసినప్పుడు అక్కడి ఇంటీరియర్స్ ఎంతో బాగున్నాయని అనిపిస్తాయి. ఈ జనరేషన్ ఉపయోగించే ఆర్టిఫిషియల్ జెవెలరీ, షూస్, బ్యాగ్స్ వంటివి చూస్తూనే ఉన్నాం. మొఘల్ గార్డెన్స్, బృందావన్ గార్డెన్స్ లాంటివి చూడటానికి రెండు కళ్లు చాలవు. ఒక డిజైనర్ ఆలోచనకు, అతని సృజనాత్మకత తోడైతే అబ్బురపరిచే ఎన్నో అందాలు ఆవిష్కృతమవుతాయి. ఒక సాధారణ వస్తువుకి సృజనాత్మకతను జోడించి ప్రాణం పోస్తే అది మనల్ని ఆకట్టుకోవాల్సిందే. ఇలా డిజైన్ రంగంలో ఇంకా ఎన్నో అవకాశాలున్నాయి. డిజైన్ రంగంలో నెగ్గుకు రావాలంటే కావలసిన సామర్థ్యాల గురించి తెలుసుకుందాం.**



**పది, ఇంటర్ తర్వాత..**

## క్రియేటివిటీ ఉండాలి

- డిజైనింగ్ చేసే స్టూడెంట్స్‌కి ఎంతో ఓపిక ఉండాలి. నచ్చిన డిజైన్, ఫినిష్, కలర్ కాంబినేషన్ వచ్చే వరకు ప్రయత్నించాలి. చూస్తూ బొమ్మలు వేసేవారు ఎక్కువగా ఉంటారు. కానీ చూడకుండా ఒక ఊహకు రూపాన్ని ఇవ్వగలగాలి. చుట్టూ ఉన్న పరిసరాలను క్షుణ్ణంగా గమనించగలగాలి. క్రియేటివ్‌గా ఆలోచించాలి.
- డిజైన్ కోర్సుల్లో బ్యాచిలర్ ఆఫ్ డిజైన్, బ్యాచిలర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ వంటి డిగ్రీలుంటాయి. ఈ రంగంలో ఎన్నో అవకాశాలున్నాయి.

## ఉపాధి అవకాశాలు

- డిజైనర్లు, దేశీయ రిటైల్, తయారీ సంస్థలు, బహుళజాతి రిటైల్ సంస్థలు మీడియా/ అడ్వర్టైజింగ్/ పబ్లికేషన్ హౌసెస్, ఎన్జీఓలు, ఎగుమతి సంస్థలు, హౌసింగ్ రంగం, బిజినెస్ కన్సల్టెన్సీలు, స్టార్టప్స్ డిజైన్ గ్రాడ్యుయేట్స్‌కి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయి.

## ఫ్యాషన్ డిజైనర్

- **టెక్స్‌టైల్, అప్పారెల్:** అయోధ్య రాముడికి సిరిసిల్ల చీర, సంబల్పూర్ చీర అని వార్తల్లో చూసే ఉంటారు. అలాగే ఇంటర్నేషనల్ ఫ్యాషన్ వీక్ గురించి కూడా వినే ఉంటారు. సినిమాల్లో కాస్ట్యూమ్ డిజైనర్ అని పేర్లు గమనించే ఉంటారు.
- టెక్స్‌టైల్ ఒక బేసిక్ నీడ్. సుమారు 35 మిలియన్ జనాభాకు ఇది ఉపాధి కల్పిస్తుంది. కాబట్టి ఎకానమీలో ఈ రంగానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. టెక్స్‌టైల్, అప్పారెల్ ఇండస్ట్రీలో అవకాశాలు చాలా ఉన్నాయి. అరవింద్ మిల్స్, గో కలర్స్, ఫ్యాబ్ వరల్డ్ రేమండ్ వర్ధమాన్ టెక్స్‌టైల్ వంటివి ఎన్నో ప్రఖ్యాత కంపెనీలో డిజైనర్‌గా అవకాశం పొందవచ్చు. ఫ్యాషన్ డిజైన్, అప్పారెల్ డిజైన్, నిట్‌వేర్ డిజైన్ వంటి కోర్సులు చేయవచ్చు.

## యాక్సెసరీస్ డిజైనర్

- ఒకప్పుడు వస్త్రాలపైనే దృష్టి ఉండేది. ఇప్పుడు వాటి మ్యాచింగ్ యాక్సెసరీస్‌కు డిమాండ్ పెరిగింది.
- బ్యాగ్స్, బెల్ట్, నగలు, ఫుట్‌వేర్, లగ్జరీ ఉత్పత్తులు, వెండి సామగ్రి, విలువైన లోహాన్ని ఉపయోగించి తయారు చేసే బహుమతులు, ఇతర వస్తువుల్లో కూడా ఫ్యాషన్ ఉంటుంది. పాదరక్షల తయారీ పట్ల ఆసక్తి ఉన్నవారు అడిడాస్, బాటా వంటి కంపెనీల్లో అవకాశాలు పొందవచ్చు. నైకా, రిలయన్స్ రిటైల్ ఫ్యాషన్ స్టోర్, స్వరోవ్‌స్కీ ఇతర ఆభరణాలు, రత్నాలు తయారు చేసే సంస్థల్లో కూడా అవకాశాలు ఉంటాయి.

## కమ్యూనికేషన్ డిజైనర్

- ఎంత మంచి విషయమైనా దాన్ని సరిగ్గా అందరికి అర్థమయ్యేలా చెప్పడం అవసరం.
- యానిమేషన్, వీడియో గ్రాఫిక్స్, స్పెషల్ ఎఫెక్ట్స్‌లో డిగ్రీ ప్రోగ్రామ్‌ల గ్రాడ్యుయేట్లకు భారీ సంఖ్యలో కెరీర్ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. వారు ప్రకటనలు, ప్రచురణ, వెబ్ డిజైన్ లేదా చలన చిత్ర పరిశ్రమలో పనిచేయవచ్చు. మల్టీమీడియా, యూజర్ ఇంటర్ఫేస్ (యూ ఐ), యూజర్ ఎక్స్‌పీరియన్స్ (యూఎక్స్), ఇన్ఫోగ్రాఫిక్స్‌లో అవకాశాలు ఉన్నాయి. రాయడంలో నైపుణ్యం ఉన్నవారు ఫ్యాషన్ జర్నలిస్ట్, కాపీ రైటర్, బ్లాగర్, కాలమిస్ట్, క్రిటిక్ (విమర్శకులు) వంటి అవకాశాలు కలవు. ఫొటోగ్రఫీ లేదా వీడియోగ్రఫీలో కూడా మంచి భవిష్యత్తు ఉంది.

## బ్రాండ్ డిజైనర్

- టీవీ లేదా ఏదైనా వస్తువు కొనాలంటే బ్రాండ్ చూస్తాం. బ్రాండ్ వ్యాల్యూని పెంచడానికి, నిలబెట్టడానికి మంచి ప్రొడక్ట్‌కి బ్రాండ్ మేనేజర్ల అవసరం ఉంది. వీరు బ్రాండ్ కి సంబంధించిన ప్రమోషన్, అడ్వర్టైజింగ్ సృజనాత్మకంగా రూపుదిద్దుతూ డిజిటల్ యాప్స్, వెబ్‌సైట్, డిజిటల్ క్యాంపెయిన్‌కి దోహదపడతారు. గ్రాఫిక్ డిజైన్, గ్రాఫిక్ కమ్యూనికేషన్ డిజైన్, గ్రాఫిక్ బ్రాండింగ్, విజువల్ కమ్యూనికేషన్, బ్రాండ్ డిజైన్ వంటి కోర్సులు చేసిన వారికి ఇలాంటి అవకాశాలు వస్తాయి.

## ఫ్యాషన్ టెక్నాలజీ అవకాశాలు

- ఫ్యాషన్ టెక్నాలజీ చదివినవారికి కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్ (సీఏడీ), గార్మెంట్ నిర్మాణం, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్, ప్రొడక్షన్ ప్లానింగ్, టెక్నాలజీ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ ఇంటిగ్రేటెడ్ మ్యానుఫ్యాక్చరింగ్, రిటైల్ టెక్నాలజీ, వెబ్ బేస్డ్ డేటా మేనేజ్‌మెంట్, లాజిస్టిక్స్ వంటి విభాగాల్లో అవకాశాలున్నాయి.

## ఇంటీరియర్ డిజైనర్

- ఎంత పెద్ద భవనమైనా లేదా చిన్న ఇల్లు అయినా ఎక్కడ ఉండాల్సింది అక్కడ ఉండాలి. ఎన్ని గజాల్లో ఉంది అనే దానితో సంబంధం లేకుండా ఇంటీరియర్ డిజైన్‌కి డిమాండ్ ఉంది.
- ఈ రంగంలో ఎన్నో అవకాశాలున్నాయి. ఉదాహరణకు ఫర్నిచర్ డిజైన్, ఎగ్జిబిషన్ డిజైన్, కిచెన్ డిజైన్, ఆర్కిటెక్ట్, ప్రొడక్ట్ డిజైన్. ఈ వృత్తిలో రాణించాలనుకునే వారికి కలర్, ఫ్యాబ్రిక్, మెటీరియల్ ఏస్తటిక్ సెన్స్ ఉండటం ఎంతో అవసరం. ఇంటీరియర్ డిజైన్, అర్బన్ ప్లానింగ్, ల్యాండ్‌స్కేప్ డిజైన్ వంటి కోర్సులున్నాయి.

## ఇతర అవకాశాలు

- బిజినెస్ అనలిటిక్స్, ఇ-కామర్స్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, ఇన్వెంటరీ కంట్రోల్, సేల్స్ మేనేజ్‌మెంట్, స్టోర్ నిర్వహణ వంటి అవకాశాలకు మేనేజ్‌మెంట్ స్కిల్స్ అవసరం. డిజైన్ అండ్ ఇన్నోవేషన్ పట్ల అభిరుచి ఉన్న వారికి వాస్తవికత, సృజనాత్మకతతో పాటు ప్రొడక్ట్ డిజైన్, ఇన్నోవేషన్ డిజైన్, డిజైన్ రీసెర్చ్ వంటి స్కిల్స్ అవసరం. బోధన పట్ల ఆసక్తి ఉన్నవారు అకడమిక్ వైపు కెరీర్‌ని మలుచుకోవచ్చు.

## డిజైన్ పరీక్షలు

- దేశంలో డిజైన్ కోర్సు చదవాలనుకునే వారు రాసే పరీక్షల్లో ప్రముఖమైనవి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ అండ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ఎంట్రన్స్ ఎగ్జామ్స్.

## నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడీ)

- ఎన్ఐడీ (https://nid.edu/) 4 సంవత్సరాల బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ ప్రోగ్రాంను ఆఫర్ చేస్తుంది. ఈ ఇన్‌స్టిట్యూట్ క్యాంపస్‌లు అహ్మదాబాద్ (125 సీట్లు), ఆంధ్రప్రదేశ్ (75 సీట్లు), హర్యానా (75 సీట్లు), మధ్య ప్రదేశ్ (75 సీట్లు), అస్సాం (75 సీట్లు)లో ఉన్నాయి. సిరామిక్ అండ్ గ్లాస్ డిజైన్, ఫర్నిచర్ అండ్ ఇంటీరియర్ డిజైన్, ప్రొడక్ట్ డిజైన్, యానిమేషన్ ఫిలిం డిజైన్, ఎగ్జిబిషన్ డిజైన్, ఫిలిం అండ్ వీడియో కమ్యూనికేషన్, గ్రాఫిక్ డిజైన్, టెక్స్‌టైల్ డిజైన్ వంటి కోర్సులు న్నాయి.
- ప్రవేశ పరీక్ష రెండు రౌండ్లలో జరుగుతుంది. రౌండ్-1 డీఏటీ (డాట్) ప్రిలిమ్స్, రౌండ్-2 డీఏటీ మెయిన్స్. ఏ స్ట్రీమ్‌లో అయినా 12వ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ పరీక్ష రాయవచ్చు.
- ప్రిలిమ్స్ 100 మార్కులకు 3 గంటల్లో నిర్వహిస్తారు. దీనిలో ఆప్టిట్యూడ్ అండ్ క్రియేటివ్ డ్రాయింగ్ స్కిల్స్‌ని టెస్ట్ చేస్తారు. మెయిన్స్‌లో స్టూడియో టెస్ట్ అంటే ఇచ్చిన మెటీరియల్‌తో మోడల్ మేకింగ్ వంటి టెస్ట్ జరుగుతుంది. ఈ పరీక్ష మొదటి రౌండ్ డిసెంబర్ చివరిలో లేదా జనవరి మొదటి వారంలో నిర్వహిస్తారు. రెండో రౌండ్ ఏప్రిల్ లేదా మే నెలలో ఉంటుంది.

## నిఫ్ట్

- నిఫ్ట్ (https://nift.ac.in/) క్యాంపస్‌లను మొదట 1995లో చెన్నై, గాంధీనగర్, కోల్‌కతా, హైదరాబాద్, ముంబై, 1997లో బెంగుళూరులో ఏర్పాటు చేశారు. తర్వాత భోపాల్, భువనేశ్వర్, జోధ్‌పూర్, కాంగ్రా, కన్నూర్, పాట్నా, రాయ్‌బరేలి, షిల్లాంగ్‌లో ప్రారంభమయ్యాయి.
- నిఫ్ట్‌లో బీడీఎస్ (ఫ్యాషన్ డిజైన్), బీడీఎస్ (లెదర్ డిజైన్), బీడీఎస్ (యాక్సెసరీస్ డిజైన్), బీడీఎస్ (టెక్స్‌టైల్ డిజైన్), బీడీఎస్ (నిట్‌వేర్ డిజైన్), బీడీఎస్ (ఫ్యాషన్ కమ్యూనికేషన్), బీఎఫ్ టెక్ (అప్పారెల్ ప్రొడక్షన్) కోర్సులు అందుబాటులో ఉన్నాయి.
- బీడీఎస్ పరీక్ష ఏ స్ట్రీమ్ వారైనా రాయవచ్చు. బీఎఫ్ టెక్ 12వ తరగతిలో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ చదివిన వారు రాయవచ్చు.
- బీడీఎస్ ప్రవేశ పరీక్ష రెండు రౌండ్లలో జరుగుతుంది. మొదటి రౌండ్‌లో క్రియేటివ్ ఎబిలిటీ టెస్ట్ (3 గంటలు), జనరల్ ఎబిలిటీ టెస్ట్ (2 గంటలు 100 ప్రశ్నలు) ఉంటుంది. రెండో రౌండ్‌లో సిచ్యువేషన్ టెస్ట్ ఉంటుంది. ఇందులో మెటీరియల్ హ్యాండ్లింగ్, మోడల్ మేకింగ్ స్కిల్స్‌ని పరీక్షిస్తారు. బీఎఫ్ టెక్ కి జనరల్ ఎబిలిటీ టెస్ట్ ఉంటుంది.

| ప్రోగ్రామ్ | కోర్సు | సీట్లు |
|---|---|---|
| బీఎఫ్ టెక్ | అప్పారెల్ ప్రొడక్షన్ | 652 |
| బీడీఎస్ | నిట్‌వేర్ డిజైన్ | 346 |
| | ఫ్యాషన్ డిజైన్ | 742 |
| | లెదర్ డిజైన్ | 172 |
| | ఫ్యాషన్ కమ్యూనికేషన్ | 742 |
| | టెక్స్‌టైల్ డిజైన్ | 743 |
| | యాక్సెసరీస్ డిజైన్ | 654 |

**పరీక్షలకు ఎలా సిద్ధమవ్వాలి?**

- క్రియేటివ్ ఎబిలిటీ రౌండ్‌లో డ్రాయింగ్ స్కిల్స్‌ను పరీక్షిస్తారు. ఇందుకు స్కెచింగ్ ప్రాక్టీస్ చేయాలి. ఫ్రీ హ్యాండ్ మూవ్‌మెంట్ అలవాటు చేసుకోవాలి. జియోమెట్రిక్ ఆకారాలతో మొదలు పెట్టి తర్వాత చూసిన వస్తువులు, పరిసరాలను, జ్ఞాపకాల నుంచి బొమ్మలు వేయడం సాధన చేయాలి. ఒక వస్తువు లేదా గది ఏ కోణంలో చూస్తే ఎలా కనిపిస్తుంది అనేది ఊహించగలగాలి. క్రియేటివిటీ, డిటైల్డ్ స్కెచింగ్‌కి మార్కులు వస్తాయి.



- కలర్ అండ్ కలర్ మిక్సింగ్ పట్ల అవగాహన ఉండాలి.
- కలర్ వీల్ పట్ల అవగాహన ఉండాలి. లైటింగ్ ఎఫెక్ట్, టోన్ అండ్ షేడ్స్ గీసే బొమ్మల్లో కనిపించాలి. ఆయిల్ పేస్టల్స్, పోస్టర్ కలర్స్, వాటర్ కలర్స్ ఉపయోగిస్తూ ఏ రంగులు కలిపితే కావలసిన రంగు వస్తుందనేది నేర్చుకోవాలి. పరీక్షల్లో డ్రై కలర్స్‌ని ఉపయోగిస్తారు. కానీ రౌండ్-2 కి రెడీ చేసుకునే పోర్ట్‌ఫోలియోలో వివిధ రకాల కలర్స్ ప్రొడక్ట్స్ వాడవచ్చు.

**జనరల్ ఎబిలిటీ, ఆప్టిట్యూడ్**

- ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్ కోసం ప్యాసేజ్ రీడింగ్, గ్రామర్, ఆంగ్ల పదజాలానికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు రాయగలగాలి. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ కోసం బేసిక్ మ్యాథమెటిక్స్ (సింప్లిఫికేషన్స్, రేషియో ప్రొపోర్షన్స్, పర్సంటేజ్, టైం అండ్ వర్క్, టైమ్ స్పీడ్ డిస్టెన్స్) ప్రశ్నలు, అనలిటికల్ స్కిల్ కోసం రీజనింగ్ ప్రశ్నలు ప్రాక్టీస్ చేయాలి. జనరల్ నాలెడ్జ్ కోసం వార్తా పత్రికలు చదవాలి. కరెంట్ అఫైర్స్, స్టాటిక్ జీకేతో పాటు ఫ్యాషన్ వరల్డ్ కంపెనీ బ్రాండ్, లోగోల గురించి తెలుసుకుని ఉండాలి. నిఫ్ట్ గ్జాట్ పేపర్‌లో నెగెటివ్ మార్కింగ్ ఇంట్రడ్యూస్ చేశారు.
- వివిధ వస్తువులతో క్రాఫ్ట్‌వర్క్, పెన్సిల్ స్కెచెస్, పెయింటింగ్ వంటివి చేస్తే సిచ్యువేషన్ టెస్ట్ లేదా పోర్ట్‌ఫోలియో రౌండ్‌కు ఉపయోగపడుతుంది.

Sirisha Reddy
Director - Academics
Gyanville Academy
+91 76759 62248
www.gyanville.in
IITJEE | CLAT | IIM IPM

